ఘనంగా యాదగిరీశుడికి తిరువీధి సేవ

స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి13 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామికి తిరువీధి సేవ అత్యంత వైభవంగా సాగింది. మంగళ వారం సాయంత్రం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహ రంగా అలంకరించారు. స్వామి వారిని గరుఢవాహనంపై, అమ్మ వారిని తిరుచ్చీ వాహనంపై వేంచేపు చేసి తిరుమాడవీధుల్లో ఊరేగించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేప ట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవా ర్లకు నిజాభిషేకం చేశారు. నిజరూప దర్శ నంలో స్వామివారు భక్తులకు దర్శనమి చ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామా ర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనే యస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తు లకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పిం చారు. స్వామివారికి కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా జరిగింది. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నార సింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవ మూర్తులను దివ్య మనోహరంగా అలంక రించి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణో త్సవ సేవ జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతును చేపట్టారు. కల్యాణంలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు చేపట్టారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు నిర్వహించారు. క్షేత్రపాలకు డైన ఆంజనేయస్వామికి ఆకుపూజ జరిగింది. సుమారు10 వేల మంది భక్తులు స్వామివా రిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.22,65,293 ఆదాయం సమ కూరిందని ఈఓ రామకృష్ణారావు తెలిపారు.

ఈవీఎం మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

ఈవీఎంల మొదటి దశ తనిఖీ పూర్తి

● కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : ఈవీ ఎంల మొదటి దశ తనిఖీ పూర్తి చేసి మాక్ పోల్ నిర్వహించడం జరిగిందని కలెక్టర్ హను మంతు కె.జెండగే తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీ ఎంల మాక్ పోల్ నిర్వహణ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి 12 వరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ(ఎఫ్ఎ ల్‌సీ) నిర్వహించినట్లు తెలిపారు. 733 కంట్రోల్ యూనిట్లకు సంబంధించి 5 శాతం చొప్పున 37 కంట్రోల్ యూనిట్లకు మాక్‌పోల్ నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, చందా మహేందర్‌గుప్తా, సోమ రవీందర్‌రెడ్డి, కిరణ్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెం డెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తాసీల్దార్ సురేశ్, శ్రీకాంత్, ఈవీఎంల ఇంజినీర్లు శ్రీరా ములు, చంటి, రాకేశ్ పాల్గొన్నారు.

నేడు సీఎం చేతుల మీదుగా ఉద్యోగ నియామకపత్రాలు..

భువనగిరి కలెక్టరేట్ : నేడు సాయంత్రం 4 గంటలకు ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కానిస్టేబుల్, ఎక్సైజ్, అగ్నిమాపక, రవాణా, జైళ్ల శాఖలకు సంబం ధించి జిల్లాకు చెందిన 438 మందికి ఉద్యోగ నియామకపత్రాలను అందజేయనున్నట్లు కలె క్టర్ హనుమంతు కె.జెండగే తెలిపారు. ఈ మేరకు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను ఉదయం 9గంటలకు భువనగిరి జూనియర్ కాలేజీ నుంచి పది బస్సుల్లో హైదరాబాద్ పంపేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధి కారులకు సూచించారు.

ప్రజలు ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలి

● ఆర్‌బీఐ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ నిఖిల

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 13 : ప్రజ లంతా ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవా లని ఆర్‌బీఐ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ నిఖిల సూచించారు. మంగళవారం భువనగిరిలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజ లందరూ ఆర్థిక వ్యవహారాలను ఆర్‌బీఐ గుర్తిం చిన ఆర్థిక సంస్థల ద్వారా చేసుకోవాలన్నారు. డీజీఎం జగదీశ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సేవలను వినియోగించు కోవాలని సూచించారు.

కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ చంద్రశే ఖర్ మాట్లాడుతూ.. బ్యాంకులో అందించే సేవింగ్, రుణ, బీమా పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం కళాజాత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ డీజీఎం పీకే మోహన్‌దాస్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజ నేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్‌కుమార్, ఆర్‌బీఐ ఏజీఎం గోమతి, మేనేజర్ సాయితేజ రెడ్డి, భువనగిరి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థిని మెర్సీని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి సైన్స్ ఇన్‌స్పైర్‌కు జెకారియా విద్యార్థి

రాజాపేట, ఫిబ్రవరి 13 : మండలంలోని సెయింట్ జెకారియా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముఖ్యర మెర్సీ జిల్లాస్థాయిలో జరిగిన సైన్స్ ఇన్‌స్పైర్‌లో ప్రాపర్టీ సేవ్ వాటర్ ప్రాజెక్ట్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపి కైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థిని స్కూల్ మేనేజ్‌మెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, తిమోతి జాన్ గొల్లపల్లి, తిమోతి డెక్టర్స్ గొల్లపల్లి, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

24 నుంచి టీసీసీ పరీక్షలు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 13 : ఈ నెల 24 నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్(టీసీసీ)ప రీక్షలు జరుగనున్నట్లు డీఈఓ నారాయణరెడ్డి తెలిపారు.

24 నుంచి 27 వరకు డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు ఉదయం 10 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు, 25న టైల రింగ్ లోయర్, 26, 27న హయ్యర్ పరీక్షలు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగనున్నట్లు చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు www.bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

పదో తరగతి పరీక్షలపై అవగాహన

తుర్కపల్లి, ఫిబ్రవరి13 : మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతూ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థు లకు మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో మోటివేషనల్ స్పీకర్ ప్రభా కర్‌రెడ్డి, శ్రీనివాస్ విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి? ఎలా చదువాలి? భవిష్య త్‌లో ఎలాంటి కోర్సులు ఎంచుకోవాలి? వాటితో ప్రయోజనాలు ఏంటివి? అనే అంశా లపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్, సత్యం, బాలమణి, శ్రీదేవి, దాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభకు తరలిన గులాబీ దండు

కృష్ణా జలాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నల్లగొండలో తలపెట్టిన చలో నల్లగొండ బహిరంగ సభకు మంగళవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీగా తరలి వెళ్లారు. బస్సులు, లారీలు, డీసీఎంలు, వ్యాన్లు, కార్లు, బైక్ లపై దండులా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. గులాబీ దళ పతి ప్రసంగాన్ని వింటూ ఈలలు, కేరింతలు కొట్టారు.

మోటకొండూరు : చలో నల్లగొండ సభకు తరలివెళ్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట : నల్లగొండ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆత్మకూరు(ఎం) : రాయిపల్లి నుంచి...

భువనగిరి అర్బన్ : భువనగిరి నుంచి..

వలిగొండ : టేకులసోమారం నుంచి..

బీబీనగర్ : రహీంఖాన్‌గూడెం నుంచి..

చౌటుప్పల్ నుంచి సభకు బయల్దేరిన బీఆర్ఎస్ శ్రేణులు

ఆలేరు రూరల్ : కొలనుపాక నుంచి..

బొమ్మలరామారం నుంచి వెళ్తున్న మండల నాయకులు


భువనగిరి కలెక్టరేట్ : తాజ్‌పూర్ నుంచి..

భూదాన్‌పోచంపల్లి : తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) నుంచి బీఆర్ఎస్ మహిళా నాయకులు..

బీబీనగర్ : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి ఆధ్వర్యంలో సభకు బయల్దేరిన నాయకులు, కార్యకర్తలు

క్రీడాకారులకు జెర్సీల అందజేత

క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న చింతల యువసేన అధ్యక్ష, కార్యదర్శులు సురేశ్, విజయ్

భువనగిరి సిటీ, ఫిబ్రవరి 13 : ఈ నెల 16,17,18 తేదీల్లో గుజ రాత్ రాష్ట్రంలోని అహ్మదాబా ద్‌లో జరుగనున్న 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లె టిక్స్ మీట్‌లో పాల్గొనే యాదాద్రి భువనగిరి జిల్లా క్రీడాకారులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చింతల యువసేన ఆధ్వర్యంలో క్రీడా జెర్సీలు అందజేశారు. కార్య క్రమంలో చింతల యువసేన అధ్యక్ష, కార్యదర్శులు కుతాడి సురేశ్, వల్లపు విజయ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోచ్ కోనేటి గోపాల్, జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 13 : మండ లంలోని కొయ్యలగూడెంలో సీతారామాంజ నేయ కల్యాణ మండపం వద్ద సీసీ రోడ్డు పను లకు చౌటుప్పల్ ఎంపీపీ తాడూరు వెంకట్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మవెంక టేశం, గ్రామ ప్రత్యేకాధికారి సందీప్‌కుమార్, చేనేత సహకార సంఘం చైర్మన్ గడ్డం జయ శంకర్, ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం

రామన్నపేట : స్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి13 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం ఆకట్టుకుంది. విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులు, అధికారులు, రాజ కీయ నాయకులుగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

రామన్నపేట : మండలంలోని మునిపం పుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వపరి పాలన దినోత్సవం జరుపుకొన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యా యుడు కంచి రవికుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, అనిల్‌కుమార్, వనజాత, ఉమ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : స్వపరిపాలనలో పాల్గొన విద్యార్థులు

విటమిన్-ఏ మాత్రల పంపిణీ

బీబీనగర్, ఫిబ్రవరి 13 : మండలం లోని కొండమడుగు అంగన్‌వాడీలో అంగన్‌వాడీ టీచర్ శోభారాణి ఆధ్వ ర్యంలో రేచీకటిపై అవగాహన కల్పిం చారు. అనంతరం విటమిన్-ఏ మాత్ర లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ విజయశ్రీ, ఆశ కార్యక ర్తలు లావణ్య, బాలమణి, అంగన్‌వాడీ టీచర్ రెహమున్నీసాబెగం, ఆయాలు పాల్గొన్నారు.

ప్రయాణికులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 13 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ప్రయాణికులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జీఎంఆర్ వర లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం పంతంగి టోల్‌ప్లాజా వద్ద ప్రయా ణికులకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో ఆర్ఈ మాల్యాద్రి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్, టోల్‌మేనేజర్ సంతో ష్‌కుమార్, భానుప్రసాద్, నాగకృష్ణ, రామకృష్ణ, సిద్ధార్థ, లాలయ్య, పాషా, ఖాదర్, నరేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వలిగొండ, ఫిబ్రవరి 13 : మండలం లోని మొగిలిపాకకు చెందిన పబ్బు అయి లయ్య అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయ పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయ కుడు, మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి బాధిత కుటుంబానికి మంగళవారం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు.

20న జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్

మోత్కూరు, ఫిబ్రవరి 13 : మున్సిపా లిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో ఈ నెల 20న నిర్వహించనున్న జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌ను విజయ వంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షుడు బుర్రు అనిల్‌కుమార్ కోరారు. మంగళవారం స్థానిక పాఠశాలలో టాలెంట్ టెస్ట్ కర పత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చే నెలలో జరిగే పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు భయాందోళనకు గురికావొద్దన్న ఉద్దేశంతో టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పాతగుట్ట బ్రహ్మోత్సవాలకు రండి

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ఆహ్వానం

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ అధికారులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి13 : పాతగుట్ట (పూర్వగిరి) బ్రహ్మోత్స వాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ అధికారులు ప్రభుత్వ విప్ బీర్ల అయిల య్యను ఆహ్వానించారు. మంగళ వారం యాదగిరిగుట్ట పట్టణం లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ గజవెల్లి రమేశ్‌బాబు, అధికారులు వాసం వెంకటేశ్వర్లు, నగేశ్, అర్చ కులు పాల్గొన్నారు.

లైబ్రేరియన్ ఫలితాల్లో అక్కాచెల్లెండ్ల ప్రతిభ

ఉద్యోగం సాధించిన సౌజన్య-భువన

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : గురుకుల స్కూల్ లైబ్రేరియన్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కన బర్చి ఉద్యోగం సాధిం చారు అక్కాచెల్లెండ్లు. మంగళవారం ప్రకటిం చిన ఫలితాల్లో భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన మార గౌని రమేశ్, చంద్రకళ కుమార్తెలు సౌజన్య, భువన ప్రాథమిక విద్యను భువనగిరిలోని మదర్ థెరీస్సా పాఠశాలలో, ఇంటర్మీడి యట్ ఈసీఐఎల్ నారాయణ కళాశాలలో చదివారు. బీటెక్, బీఈడీ, బీఎల్ఐసీ, ఎంఎల్ ఐసీ, బీపీఈడీ, ఎంపీఈడీ, ఎంఏ సోషియాలజీ వంటి మాస్టర్ డిగ్రీలు సాధించారు. ఇద్దరు అక్కాచెల్లెండ్లు గురుకు లాల్లో లైబ్రేరియన్ పోస్టులకు ఎంపికవడంపై గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుంచి వెంకటేశ్వరుడి గ్రామోత్సవం

ఉత్సవ విగ్రహాల వద్ద పూజలు చేస్తున్న ఆలయ ట్రస్ట్ సభ్యులు

రాజాపేట, ఫిబ్రవరి 13 : మండలంలోని రేణికుంట శివారులో రేయిన్‌బో రియల్టర్స్ నూతనంగా నిర్మించిన సంకల్పసిద్ధి వెంకటేశ్వ రస్వామి ఆలయ పూర్ణ ప్రతిష్ఠ మహోత్స వంలో భాగంగా నేటి నుంచి 18 వరకు వెంక టేశ్వరస్వామి విగ్రహంతోపాటు మూలవిరాట్ లను మండల వ్యాప్తంగా గ్రామోత్సవం నిర్వ హించనున్నారు. మంగళవారం ఆలయ ట్రస్ట్ సభ్యులు విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు కూర భద్రీనాథ్, కుంబాల ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, పట్టం రాఘ వేంద్ర, సమ్మెట శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.